
# సీతారాముడు

ఆకునూరి మురళీకృష్ణ




ఆకాశం వున్నట్టుండి ఫెళ్ళుమని ఉరిమింది.

దూరంగా ఎక్కడో పిడుగు పడిన చప్పుడు.

బంగళాలో వున్న రాముడి ఒళ్ళు జలదరించింది. పిడుగు పడిన శబ్దానికి కాదు... తన యజమానురాలు కోరిన పిడుగుపాటు లాంటి కోరికకి.

ఆ గదిలో పల్చగా పరుచుకున్న నీలిరంగు బెడ్‌లైట్ కాంతిలో వాళ్లిద్దరూ తప్ప ఇంకెవరూ లేరు.

చెక్కిన చందనపు శిల్పంలా చందన... యూఫోమ్ బెడ్‌మీద వయ్యారంగా పడుకుని హొయలు చిందిస్తూ అతన్ని ఆహ్వానిస్తోంది.

మంచం పక్కనే రాముడు నల్లరాతితో చెక్కిన శిల్పంలా ఒంటిమీద తెల్ల లుంగీ, బనీనుతో నిలబడి వున్నాడు. అతని శరీరంమీద పడుతున్న బెడ్‌లైట్ కాంతి రిఫ్లెక్ట్ అవుతూ ప్రత్యక్షంగా ఆ శరీరం సున్నితత్వాన్ని, పరోక్షంగా అతని కండరాల పటుత్వాన్ని రిప్రజెంట్ చేస్తోంది.

బయట హోరుమని కురుస్తున్న వర్షం.

కిటికీలోంచి రివ్వుమని వీస్తున్న చల్లగాలి.


ఆకాశంలో తటిల్లున ఒక మెరుపు మెరిసి మాయమైంది.

మంచంమీద పడుకున్న చందన కాంక్ష నిండిన కళ్లతో రాముడ్నే చూస్తోంది. ఆమె కళ్లకి అతడు నల్లరాతితో చెక్కిన గ్రీకు శిల్పంలా కనిపిస్తున్నాడు.

సన్నటి దృఢమైన నడుము.

ఏమాత్రం క్రిందికి జారని చదునైన ఉదరం.

పైకి పోతున్నకొద్దీ విశాలమవుతున్న వృక్షంలా ఛాతీ... చేతుల్లేని బనీనులోంచి కనబడుతున్న భుజాల దగ్గర కండరాల ఒంపు.



## అడల్ట్స్ ఓన్లీ!

అతడి అందంలో ఆరోగ్యం వుంది. అదే ఆమెని ఆకర్షించింది.

తనెంత రెచ్చగొట్టినా బుద్ధ విగ్రహంలా తొణకకుండా నిలుచున్న అతడ్ని చూస్తుంటే ఆమె మనసులో రవ్వంత అసహనం.

తన అందాలని అంత దగ్గరగా చూసిన ఏ మగాడికైనా రెండో క్షణంలోనే మతి చెదురుతుందని ఆమె నమ్మకం.

అలాంటిది ఇంతలా రెచ్చగొడుతున్నా చెక్కుచెదరకుండా నిశ్చలంగా నిలబడ్డ రాముడ్ని చూస్తుంటే ఆమె అహం దెబ్బ తింటోంది.

''ఏమిటి రాముడూ ఆలోచిస్తున్నావు? మీ అయ్యగారికి తెలుస్తుందేమోనని భయపడుతున్నావా? ఆయనకి తెలిసే అవకాశమేలేదు. కమాన్'' మంచం మీద అటు నుంచి ఇటు వత్తిగిల్లుతూ హస్కీ వాయిస్‌తో మత్తుగా అందామె.

రాముడు మాట్లాడలేదు. కళ్లార్పకుండా ఆమెనే చూస్తూ ఆలోచిస్తున్నాడు.

కదలడంవల్ల ఆమె నడుము మీద క్షణకాలం మెరిసి మాయమైన పల్చని నైటీలోంచి స్పష్టంగా కనిపించింది.

అతడు ఆలోచిస్తున్నది దాని గురించి కాదు. తన భార్య సీతాలు గురించి.

సాయంత్రం గుడిసె దగ్గర వేన్నీళ్లతో స్నానం చేయించి తల తుడుస్తూ ''ఈ పొద్దు మబ్బులన్నీ ఇటెంటి వాలినయి మావా. రేతిరికి వానొచ్చేట్టుగా వుంది. బేగీ చెయ్యి. నీకిష్టమైన చేపల పులుసుచేసి నీకోసం ఎదురుచూత్తుంటా'' అంటూ చెవిలో గుసగుసగా చెప్పిన సీతాలు గురించి.

ఏం చేస్తూ వుంటుంది సీతాలు?

నులక మంచంమీద సిద్ధంగా పరచి వుంచిన ఇస్త్రీ దుప్పటిని సరి చేస్తూ ముందే వచ్చేసిన వర్షాన్ని తిట్టుకుంటూ తన గురించి ఎదురుచూపులు చూస్తూ వుంటుందా?

సీతాలు గుర్తుకురాగానే రాముడు ఇక అక్కడ నిలబడలేకపోయాడు. గిరుక్కున వెనుదిరగబోయాడు.

అంతలోనే అతని ఉద్దేశ్యాన్ని గ్రహించిన చందన మంచం మీద నుంచి చివాలున లేచి కొండ చిలువలా అతన్ని చుట్టేసింది.

ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు రాముడు ఆ చర్యకి.

''ఏమిటీ? ఆడదాన్లా అంత సిగ్గుపడి పోతావ్?'' అంది ఆమె.

''వద్దు అమ్మగారూ నాకు ఇష్టం లేదు'' అన్నాడు రాముడు మర్యాదగా ఆమెని తప్పించాలని ప్రయత్నిస్తూ.

ఆమె వదల్లేదు.

''ఎందుకిష్టంలేదూ?'' అంది మరింత హత్తుకుంటూ.

''ఇది తప్పు'' మనసు వశం తప్పుతుందేమోనని భయపడుతూనే నెమ్మదిగా అన్నాడు.




''తప్పా? శీలం పోతుందన్న భయం ఆడదాన్ని నాకే లేనప్పుడు నీకెందుకు?'' అతని మెడవంపులో హత్తుకుంటూ అంది.

''అయ్యగారికి తెలిస్తే బావుండదండీ'' మాణిక్యాలరావుని గుర్తు తెస్తూ అన్నాడు వేడికోలుగా.

అయినా ఆమేమీ చలించలేదు.

''తెలియకపోతే బావుంటుందికదా?'' నవ్వుతూ అంటూనే అతను వేసుకున్న బనియన్ని చటుక్కున పట్టుకుని పైకి లాగేసి అతన్ని మంచం మీదకి తోసింది.

అతని ఒంటికి కిటికీలోంచి వీచిన గాలి చల్లగా తగిలింది. వెనువెంటనే వెచ్చగా తగిలింది ఆమె నగ్నదేహం.

''ముందే చెప్పానుగదా? నా కోరిక తీర్చకపోతే నువ్వే నన్ను బలాత్కారించబోయావని మీ అయ్యగారితో చెబుతానని. ఆయన క్రూరత్వం సంగతి నీకు తెలియందికాదు. అందుకే గొడవ చెయ్యకుండా నేను చెప్పినట్లు విను''

ఆమె చేతులు అతని కండరాల పటుత్వాన్ని పరీక్షిస్తుంటే ఆమె చర్యలు అతని నిగ్రహాన్ని పరీక్షిస్తున్నాయి.

''సీతాలూ! నీకు అన్యాయం చేస్తున్నాను'' మూగగా రోదించింది మనసు.

ఆకాశం మరోసారి ఫెళ్లుమని ఉరిమింది.

రాముడికి మాణిక్యాలరావు గుర్తొచ్చాడు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రాత్రికి వచ్చేస్తాను. వచ్చేదాకా అమ్మగారికి సాయం వుండమని చెప్పి వెళ్లిన అయ్యగారు ఇంకా రారేం?

'హఠాత్తుగా ఆయనొస్తే?' అనుకున్నాడు అమాయకంగా.

రాడని అతడికి తెలియదు!

★★★

కుండపోతగా కురుస్తున్న వర్షానికి గాలి తోడై మరింత భీకరంగా మారింది వాతావరణం.

ఈదురుగాలికి బిగ్గరగా వేసున్న గుడిసె తలుపు అటూ ఇటూ ఊగుతోంది. గుడిసెలో ఓ మూల బల్లమీద వున్న హరికేన్ లాంతరు బిక్కుబిక్కుమంటూ వెలుగుతోంది.

''వద్దు అయ్యగారూ... వద్దు...మీకిది న్యాయంకాదు'' అంది సీతాలు తన రెండు చేతుల్ని ఆచ్ఛాదన లేని గుండెలకి అడ్డం పెట్టుకుంటూ.

ఆమె ఒంటిమీద చీరలేదు. కేవలం లంగా మాత్రమే వుంది. తనని ప్రాధేయ పడుతూ తప్పించుకోవాలని ఆమె చేసే ప్రయత్నంలో అటూ ఇటూ ఊగుతున్న ఆమె స్తనద్వయాన్ని చూస్తూ నవ్వుతున్నాడు మాణిక్యాలరావు.

''న్యాయం ఎప్పుడూ థ్రిల్లింగా వుండదే. అన్యాయమే మనిషికి కిక్ ఇచ్చేది'' అంటూ ఆమెవైపు అడుగులు వేసాడు మాణిక్యాలరావు.

ఆమె అవయవ సంపద అతడ్ని రెచ్చగొడుతోంది. దగ్గరగా చేరి ఆమె నడుం చుట్టూ చెయ్యివేసి ఆఖరి ఆచ్ఛాదనని తొలగించాడు.

సీతాలు అతన్ని నెట్టేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తోంది. అతన్ని కొరుకుతోంది. వీపుమీద గోళ్లతో గీరుతోంది.

అదంతా థ్రిల్లింగ్గా వుంది మాణిక్యాలరావుకి.

ఈ అనుభవం కోసమే తను తపించింది.

రోజా అడిగిన వెంటనే ఒప్పేసుకుని సుఖాన్నిచ్చే భార్యతో పక్క పంచుకుని విసుగొచ్చింది. రొటీన్లో కాస్త ఛేంజ్ కావాలనుకున్నాడు.

కార్లో వస్తుంటే ముసురుతున్న మబ్బుల్ని చూసాడు.

కేంప్ నుంచి రాత్రికి రావడంలేదని రాముడ్ని ఇంట్లో వుండమని భార్యకి ఫోన్ చేసి చెప్పాడు.

తాటాకుల మీద హోరుమని కురుస్తున్న వర్షం చప్పుడు.

తడిక సందులోంచి వస్తున్న చలిగాలి అతన్ని రెచ్చగొడుతున్నాయి.

నులకమంచం మీదకి ఆమెని తోసి ఆమె మీదకి తను చేరి పూర్తిగా ఆక్రమించుకున్నాడామెని.

సీతాలు గిలగిలా కొట్టుకుంటోంది.

తలుపు సందులోంచి వీస్తున్న గాలి ధాటికి తట్టుకోలేక మినుకుమినుకుమంటున్న హరికేన్ లాంతరు టప్మని ఆరిపోయింది.

ఆ చీకటి మాణిక్యాలరావుని మరింత రెచ్చగొట్టింది.

★★★

వర్షం వెలిసింది.

ఉరుములు, పిడుగులు సర్దుమణిగాయి.

గుడిసెలో నిద్రాట నానుకుని కూర్చున్న సీతాలు గుండెల్లో మాత్రం అగ్నిపర్వతాలు బద్దలవుతున్నాయి.

రాముడు గుర్తొచ్చి సీతాలు మనసు ఆక్రోశించింది.

కళ్లల్లోంచి జారుతున్న కన్నీళ్లు గుండెమంటనే మాత్రం చల్లార్చలేకపోతున్నాయి.

ఎలా చూపిస్తుంది తన ముఖం రాముడికి?

ఆలోచించి ఆలోచించి ఆమె ఒక నిర్ణయానికి వచ్చింది.

రాత్రి కురిసిన వానకి ఏరు పొంగి ప్రవహిస్తూ వుంటుంది. అందులో దూకేస్తే తన ముఖం చచ్చేక కూడా చూసే అవసరం రాముడికి వుండదు.

## A జోక్స్

**కష్టార్జితం**

''కొడుకు పుట్టాడు పార్టీ ఇవ్వరా?'' తన కొలీగ్ అడిగాడు రాజాని.

''వాడిని లాటరీలో గెలవలేదు. రాత్రీ పగలూ కష్టపడ్డాను వాడికోసం. వాడు నా కష్టార్జితం'' అమాయకంగా చెప్పాడు రాజా.

-ఈదుబిల్లి రవికుమార్ (లక్ష్మీనారాయణపురం)

**పాత విషయాలు**

''అబ్బ ఈ మొదటి ముద్దు ఎంత బావుందో? నీక్కూడా అలాగే అనిపించిందా రాధా?'' అడిగాడు ప్రియుడు.

''ఏమో బాబూ! ఎప్పటివో పాత విషయాలు అడిగితే ఎలా? నాకు గుర్తుండవు'' చెప్పిందా ప్రియురాలు.

-కె. సురేఖా శ్రీధర్ (బెంగుళూరు)

★★★


# పుస్తక సమీక్ష

## ప్రవాసాంధ్రుడి పదహారు కథలు

## 'ఆద్యంతాలు'

డా. ఏల్చూరి విజయ రాఘవరావు గారనగానే మనకి వేణుగానం గుర్తుకొస్తుంది. భువన్‌షోమ్, గాంధీ లాంటి గొప్ప చిత్రాలకు సంగీతాన్ని సమకూర్చారు. మంచి డాన్సర్. ఫిలిమ్స్ డివిజన్ కోసం ఎన్నో లఘుచిత్రాలకి సంగీతాన్ని సమకూర్చారు. ఆకాశవాణి ద్వారా కూడా తమ సంగీతంతో అఖిల భారత ప్రజల్ని తన్మయుల్ని చేసారు. వీటన్నింటికన్నా కూడా అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చుకుని, అమెరికాలో వుంటున్న ఆంధ్రుడు.

ఇన్ని పనుల మధ్య, ఎక్కడో వుంటున్నా మాతృభాష తెలుగు మీద అభిమానంతో తెలుగులో మంచి కథలెన్నో రాసారు. వివిధ పత్రికలలో అవి ప్రచురితమయ్యాయి. అలాంటి కథలలో మంచి పదహారు కథల్ని




ఎంపికజేసి శ్రీవేదగిరి కమ్యూనికేషన్స్ 'ఆద్యంతాలు' అనే ఏల్చూరి వారి కథా సంపుటాన్ని తెచ్చింది.

డా. ఏల్చూరి మంచి చిత్రకారుడు కూడా! అందుకేనేమో ఆయన కథలు గొప్ప చిత్రాలుగా మనల్ని ఆకట్టుకుంటాయి. ఈ సంపుటిలో మొదటి కథ 'చిత్రవధ', చివరి కథ 'నొప్పి' కూడా చిత్రకారుని జీవితానికి సంబంధించినవే! విషయ వైవిధ్యంతో సాగిన కథలన్నీ మనల్ని పుస్తకాన్ని చకచకా చదివేట్టు చేస్తాయి.

(ఆద్యంతాలు, డా. ఏల్చూరి విజయ రాఘవరావు కథలు. ప్రతులకు: విశాలాంధ్ర పబ్లికేషన్స్, అబిడ్స్, హైదరాబాద్. వెల: రూ.40/-)

★★★

## తెలుగు కథ 1997

తెలుగులో ఏటా ఒక మంచి కథల సంకలనాన్ని తెచ్చి వూరుకోకుండా ఆ సంకలనంలోని కథల్ని హిందీ, ఆంగ్ల భాషలలోకి కూడా అనువదింపజేసి మరో రెండు సంకలనాల్ని తెస్తూ- తెలుగు కథని ఇతర భాషలలోకి పంపే మంచి ప్రయత్నాన్ని చేస్తోంది పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

తెలుగు కథ *1995* మొదటి ప్రయత్నంగా మార్కెట్‌లోకి వచ్చింది. అల్లం రాజయ్య 'అతడు', పి. రామకృష్ణారెడ్డి 'ఎలిగే పెద్దో-నలిగే సిన్నోళ్ళో', బి.ఎస్. రాములు 'బందీ', కాలువ మల్లయ్య 'దొరగారి గడి', పెద్దిబొట్ల సుబ్బరామయ్య 'ముస్తఫా', అల్లం శేషగిరిరావు 'చీకటి', వి. చంద్రశేఖరరావు 'ముఖాముఖం', కొండముది శ్రీరామచంద్రమూర్తి 'రూప రహితులు', ఎ.వి. రెడ్డిశాస్త్రి 'పాముకాటు', వివినమూర్తి 'స్పర్శ', ఆర్. వసుంధరాదేవి 'అమ్మో! ఇంక శలవు', కలపాల రాజేశ్వరదేవి 'నా బిడ్డను కాపాడండి', ఎస్. జయరాం 'ముడి', పి. సత్యవతి 'పహరా', ఓల్గా 'స్నేహం', దాదాహయత్ 'మురళి వూదే పాపడు' లాంటి భిన్న దృక్పధాలకు భిన్న శైలులకు, భిన్న భాషలకు చెందిన సీనియర్, వర్ధమాన రచయిత(త్రి)ల ఇరవై కథల సంకలనం 'తెలుగు కథ *1995*'.

(తెలుగు కథ 1995. ప్రధాన సంపాదకులు ఆచార్య నాయని కృష్ణకుమారి. ప్రచురణ: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-500001, వెల: రూ.80/-)

**-వీఆర్వీ**

---

ఉద్వేగంగా లేచింది సీతాలు.

కానీ ఎప్పుడొచ్చాడో గుమ్మంలో నిలబడి వున్నాడు రాముడు.

రాముడ్ని చూడగానే సీతాలు దుఃఖం కట్టలు తెంచుకుంది.

''మావా...'' అంటూ అతన్ని పెనవేసుకుపోయింది.

అక్కడి వాతావరణాన్ని చూసిన రాముడికి విషయం అర్థమయింది.

''మావా... నీ సీతాలు సెడిపోయింది మావా... ఇంక దీనికి సావే గతి''

''సీతాలూ'' అన్నాడు రాముడు.

''అవును మావా... మనసు చంపుకుని నీతో కాపురం చేయలేను. నువ్వు లేకుండా ఈ ప్రపంచంలో బ్రతకనూ లేను. అందుకే మావా నన్ను చావనీ'' విడిపించుకుని పరిగెత్తబోతూ అంది సీతాలు.

రాముడి చెయ్యి ఆమె చుట్టూ బలంగా బిగుసుకుంది.

''ఎవరు సీతాలూ దీనికి కారణం?'' అడిగాడు నెమ్మదిగా.

''మాణిక్యాలరావు'' ఆమె చెబుతుంటే...

ఆకాశం ఉరమలేదు. పిడుగు పడలేదు.

గుడిసె చూరు నుంచి ఒక చిన్న నీటి బిందువు మాత్రం నిశ్శబ్దంగా నేలమీదకి రాలింది.

ఒక్క క్షణం మౌనం తర్వాత నిశ్శబ్దం పగిలినట్లు చిన్నగా నవ్వేడు రాముడు.

''పిచ్చి సీతాలూ సెడిపోవడం అని దేన్నయితే నువ్వు అనుకుంటున్నావో... అదే రాత్రి నాకూ జరిగింది. మన ఇష్టానికి వ్యతిరేకంగా జరిగిన ఈ మాత్రం దానికే మనం చెడిపోయాం అనుకుంటే... కావాలని ఇష్టపూర్వకంగా చెడిపోయినవాళ్లనేమనుకోవాలి?''

**ఆమె అవయవ సంపద అతణ్ణి రెచ్చగొడుతోంది. దగ్గరగా చేరి ఆమె నడుం చుట్టూ చెయ్యివేసి ఆఖరి ఆచ్ఛాదనని తొలగించాడు. సీతాలు అతన్ని నెట్టేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తోంది. అతన్ని కొరుకు తోంది. వీపుమీద గోళ్లతో గీరుతోంది.**

రాముడి మాటలు అర్థం కాలేదు ఆమెకి.

''అవును సీతాలూ చెడిపోయింది మనం కాదు వాళ్లే. శీలం అనేది శరీరానికి కాదే మనసుకుండాలి. మన శరీరాలు చెడిపోయినా మనసు మాత్రం అద్దం లాగుంది. వాళ్లు శరీరాలు చెడిపోనట్టు నటిస్తున్నా మనసులు మాత్రం పూర్తిగా చెడిపోయాయి. చావాలనుకుంటే వాళ్లు చావాలి. మనం కాదు''

చెదిరిపోయిన ఆమె ముంగురులని సవరించి పైట నిండుగా కప్పి లోపలికి నడిపించాడు రాముడు.

''చేసేదంతా చేసేసిన వాళ్లే రేప్పొద్దున బంగళాకెళ్లి ఏమీ జరగనట్టు నవ్వుతూ కులుకుతూ కనబడతారు. అలాంటిది ఏ తప్పూ చేయని మనమెందుకు ఏడవాలి? మనమెందుకు చావాలి?'' ఆమెననునయిస్తూ అన్నాడు.

''లే... లెగిసెల్లి మొకం కడుక్కో.. బొట్టు దిద్దుకో. రాత్రి జరిగిందాన్ని ఓ పీడకలగా మరచిపోదాం'' రాత్రి చెమ్మకి తడిసి ఆరిపోయిన లాంతరు ఒత్తిని సరి చేసి వెలిగిస్తూ అన్నాడు.

సీతాలు అతన్నే చూస్తోంది.

క్రమంగా పెద్దదవుతున్న వెలుగులో ప్రకాశవంతమవుతున్న అతని రూపంలానే ఆమె మనసులోని రాముడు కూడా క్రమంగా ఎదిగిపోతున్నాడు.

★